
నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

సోమవారం 25, మార్చి 2024 పేజీలు: 04


## మల్కాజిగిరి పార్లమెంట్‌లో

# గులాబీ జెండా ఎగరాలి

### భారీ మెజార్టీతో రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిస్తాం..

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి..

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

**ఉప్పల్ నియోజకవర్గం** నాచారం డివిజన్ టిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీ ఎలక్షన్‌లో నా గెలుపు కోసమై ఏ విధంగా కష్టపడి కార్యకర్తలు పని చేశారో అదేవిధంగా రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసమై పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు అదేవిధంగా మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయమని భారీ మెజారిటీతో బిఆర్ఎస్ గెలుస్తుందని ప్రతి కార్యకర్త కష్టపడి పని చేసి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించి ఉప్పల్ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ నివ్వాలని బూతు స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు ఇంటింటి ప్రచారం చేసి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసమే ప్రతి కార్యకర్తకు సైనికుడిగా పని చేయాలని మల్కాజ్గిరి పార్లమెంట్ గెలిపించి కెసిఆర్ కేటీఆర్ కు గిఫ్టుగా ఇవ్వాలని బండారి లక్ష్మారెడ్డి తెలిపారు పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు సెగ్మెంట్ల లో బిఆర్ఎస్ పార్టీ కి భారీ మెజారిటీ వచ్చేలా ప్రతి కార్యకర్త పార్టీ గెలుపు కోసం పని చేయాలని బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలని అదేవిధంగా కాంగ్రెస్ బిజెపి పార్టీ అభ్యర్థులు మల్కాజ్గిరి ప్రజలకు ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉండారని ఆ ఇద్దరు అభ్యర్థులు మల్కాజ్గిరి ప్రజలకు తెలియదని ఎక్కడో హుజురాబాద్ లో ఓడిపోయిన ఈటల రాజేందర్ మల్కాజ్గిరిలో చెల్లని రూపాయి అని మరియు తాండూరు నుంచి వలస వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్కాజ్గిరిలో ఎలా గెలుస్తారని ఆయన ఎద్దేవా చేశారు నన్ను గెలిపిస్తే ఎల్లవేళలా మల్కాజ్గిరి ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి మిగతా 2లో..



# న్యూసెన్స్ చేస్తే కఠిన చర్యలు

### సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి
ఉమ్మడి మెదక్ జిల్లా బామిని రఘుపతి మార్చి 24:

ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగను జరుపుకోవాలని సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. రహదారులు, బహిరంగ ప్రదేశాలలో గుర్తుతెలియని వ్యక్తులపై, వాహనాలపై రంగులు చల్లకూడదని ఓ ప్రకటనలో తెలియజేశారు. గ్రామాలలో ప్రధాన కూడళ్లలో మైకులు, డీజేలు, సౌండ్ బాక్సులు పెట్టి ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించరాదని, డీజే లకు మైకులకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. బైకులపై ర్యాలీలు మరియు మిగతా 2లో..



## కాంగ్రెస్‌లో చేరికలపై

# రగడ

- చిన్నారెడ్డి ఆధ్వర్యంలో చేరేందుకు వచ్చిన నాయకులకు చేదు అనుభవం
- నిన్న మొన్నటి వరకు బిఆర్ఎస్‌లో ఉన్నవారిని ఇప్పుడెలా చేర్చుకుంటారని వాగ్వాదం..
- చిన్నారెడ్డి ఎదుటనే పిడుగుద్దులతో రెచ్చిపోయిన ఇరువర్గాలు..
- చిన్నారెడ్డితో సహా నివ్వెరపోయిన కాంగ్రెస్ శ్రేణులు, గ్రామస్తులు
- చేసేదేమీ లేక వెనుదిరిగిన వైనం
- పెబ్బేరు మండలం రంగాపురంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల బాహాబాహీ..

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్
(జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి):

వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌లో చేరికల రగడ మొదలైంది. ఇక్కడ ఒకరు ఎమ్మెల్యేగా ఉండడం మరొకరు ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉండడంతో ఇద్దరికీ కూడా భిన్నమైన అభిప్రాయాలున్నాయి. దీంతోపాటుగా నాయకులు, కార్యకర్తల్లో అవే అభిప్రాయాలు నెలకొనడంతో కాంగ్రెస్‌లో చేరికలపై రభస, రభస నడుస్తోంది. ఇద్దరి నాయకుల మధ్య సమన్వయం లేకపోవడంతో పాటు చేసేవారు కూడా కరువవ్వడంతో క్రమశిక్షణ లోపించి ఒకరు పార్టీలో చేర్చుకునేందుకు ముందుకు సాగితే మరొకరు వ్యతిరేకంగా మిగతా 2లో..





## మల్కాజ్‌గిరి పార్లమెంటులో
# గులాబీ జెండా ఎగరాలి

(మొదటిపేజీ తరువాయి..)

సాయి జన్ శేఖర్ , మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గంధం నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు, మేకల ముత్యం రెడ్డి, ఎండి ముస్తాక్, డప్పు గిరిబాబు, కాసం మహిపాల్ రెడ్డి, పల్లె నర్సింగ్ రావు, సంతోష్ రెడ్డి, సురుగు మహేందర్ రెడ్డి, డాక్టర్ చారి, మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యూసెన్స్ చేస్తే
# కఠిన చర్యలు

(మొదటిపేజీ తరువాయి..)

గుంపులు గుంపులుగా ఉండటం చేయరాదు ఎలాంటి న్యూసెన్స్ చేసిన సహించేది లేదని నిబంధనలు ఉల్లంఘించిన వారి పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మీడియాకు తెలిపారు ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని అదేవిధంగా యువత మద్యం సేవించి వాహనాలు నడపవద్దు, హోలీ అనంతరం చెరువులు, లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచించారు.

## తల్లిదండ్రులను ఆదరించటం
# పిల్లల ప్రధాన కర్తవ్యం!

ధర్మనిష్టతకు, సదాచారాలకు పేరొందిన మనదేశంలో పాశ్చాత్య దేశాల ప్రభావ మేమో వివేకం కొరవడిన దృష్టాంత మేమో, ఆధునిక పోకడల విధి వైపరీత్యమోమో !ఏదో ఒక కారణమైననూ, తమ ఉజ్వల ప్రగతికి కారణమైన తల్లిదండ్రులను వారి వృద్ధాప్యంలో అనాథ శరణాలయాల్లో చేర్పించడం నేడు సర్వసాధారణమైన విషయమైంది. నిజానికి నవమాసాలు మోసి బాలారిస్టాల దాటేవరకు తమ ఆలనాపాలనా బాధ్యతలు నిర్వర్తించి, కంటికి రెప్పలా ఊడిగం చేసి కాపాడిన తమ తల్లి ఋణాన్ని ఎన్ని జన్మలెత్తి సేవ చేసినా ఆమె ఋణం తీర్చుకోలేమన్నది గ్రహించాలి. అలాగే పగలనక, రేయనక శ్రమపడి తమ పిల్లల ఉన్నత చదువు కోసం తమ ఆరోగ్యాలను సైతం పణంగా పెట్టి, నా పిల్లలే భావి ఆస్తులుగా భావించి పెంచి పోషించిన తండ్రులను వృద్ధాప్యంలో పట్టించుకోని ఆ ఆ సంతానాన్ని సంస్కారహీనులుగా పేర్కొనవచ్చు. వారి వారి ఉద్యోగరీత్యా తల్లిదండ్రులకు సేవచేయడంలో కాలం వెసులుబాటు లేకున్నప్పటికిని కొంతలో కొంతైనా వీలు కల్పించుకోకపోవడం ముదావహం. ధర్మాచరణకు, నీతి నియమాలకు పుట్టినిల్లైన మనదేశంలో ఈ విధంగా పాశ్చత్యపోకడలు రావడం మందు తరాలకు మరింత భారీ నష్టం అనడంలో ఎంత మాత్రం సందేహం లేదు. ప్రస్తుతం తమ తల్లిదండ్రుల ఆలనా పాలనలో శ్రద్ధ వహించకపోతే, సమీప భవిష్యత్తులో తమ సంతానం కూడా ఇదే బాటలో, ఇదే పద్ధతి అలంబిస్తున్నారనుటలో ఎంత మాత్రమూ ఆశ్చర్యం లేదు.

వారికి ఈ విషయంలో ఓ మార్గాన్ని మనమే చూపించిన వారమౌతాం. ఇప్పటితరమైనా తమ వృద్ధి కోసం నిరంతరం శ్రమపడిన తమ తల్లిదండ్రుల పట్ల బాధ్యతాయుతమైన పౌరులుగా, వారికి సేవచేయటం కనీస పౌరుని ధర్మంగా భావించాల్సిన చారిత్రక సత్యాన్ని నేటి యువత మరువరాదు. మన తాత ముత్తాతల నుండి వచ్చిన ఈ సదాచారభావాన్ని మనం కొనసాగించి ఆ మార్గంలోనే నడవటం ఎంతో శ్రేయస్కరం.అది మన ప్రధానకర్తవ్యంగా భావిద్దాం. మరి ప్రస్తుత సమాజంలో జరుగుతున్న ఇరుగుపొరుగు దృష్టాంతాలను నెమరు వేసుకోవటంల్లో కాలం వెచ్చించే బదులుగా మన సనాతన వారసత్వాన్ని మన పూర్వుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని మనను కన్న తల్లిదండ్రులకు సేవ చేయడం ధర్మకార్యంగా భావిస్తూ, ఇదే సత్సాంప్రదాయాన్ని మన ముందు తరాలకు అందించడంలో మన కర్తవ్యభూమికను నిర్వహిద్దాం.

**– పరాంకుశం రఘునారాయణ**
**తొర్రూరు, మహబూబాబాద్ జిల్లా**
**చరవాణి సంఖ్య: 9949749987**



# కాంగ్రెస్‌లో చేరికలపై రగడ..

(మొదటిపేజీ తరువాయి..)



ఉండడంతో ముందు నుయ్యి వెనక గొయ్యి చందంగా కాంగ్రెస్ నాయకుల పరిస్థితి దాపురించింది. రాష్ట్రస్థాయిలో క్యాబినెట్ హోదా కలిగిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డికి చేరికలతో చేదు అనుభవం ఎదురవుతోంది. 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నడూ చవిచూడని రాజకీయ పరిణామాలతో చిన్నారెడ్డితో సహా ఆయన వర్గీయులు నిర్ఘాంతపోతున్న సంఘటనలు నెలకొంటున్నాయి. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సహా గ్రామాలు మండలాలు పట్టణాల్లో ఉండే క్షేత్రస్థాయి నాయకులు సైతం అవినీతిలో కూరుకు పోయారని చిన్నారెడ్డి ఎన్నో సందర్భాల్లో విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆ విమర్శలను పక్కనపెట్టి 10 ఏళ్ల పాటు కాంగ్రెస్ నాయకులను ఇబ్బందులకు గురి చేసిన బిఆర్ఎస్ నాయకులను పార్టీలో చేర్చుకునేందుకు పావులు కదుపుతుండడంతో చిన్నారెడ్డికి చుక్కెదురవుతోంది. కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని ముందుకు సాగిన నాయకులు ఇప్పుడు చేరికల పేరుతో ఇతర పార్టీల నాయకులు వచ్చి అజమాయిషి చేసేందుకు అవకాశం ఇస్తున్నారని ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్గీయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ చేరికల పర్వాన్ని చిన్నారెడ్డి ఆపకపోవడంతో దొంగలకు, పార్టీలు మారే ఊసరవెల్లులకు, అవినీతి పరులకు అందలం వేయడమేంటని నిజాయితీ రాజకీయాలు చేసే చిన్నారెడ్డి సైతం ప్రోత్సహించడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటేందుకు చేరికలు అవసరమని అధిష్టాన నిర్ణయం మేరకు చిన్నారెడ్డి ముందుకు వెళ్తున్నప్పటికీ కాంగ్రెస్ శ్రేణులు ఆసక్తి చూపడం లేదు. ఎమ్మెల్యే మెగా రెడ్డి నవంబర్ 30 అసెంబ్లీ ఎన్నికల వరకు పార్టీకి పనిచేసిన వారికే ప్రాధాన్యం ఉంటుందని ప్రకటించిన నేపథ్యంలో చిన్నారెడ్డి చేర్చుకునే చేరికలు వివాదాలకు తావిస్తున్నాయి. పార్టీ అధిష్టానం ఈ వ్యవహారం చక్కబెట్టక పోతే క్షేత్రస్థాయిలో పార్టీ బలహీనపడే అవకాశం ఉందని కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం వనపర్తి జిల్లాలోని పెబ్బేరు మండలం రంగాపురంలో ఎంపీటీసీతో పాటు మరికొందరి చేరిక వివాదాస్పదం కావడంతో పాటు వాదోపవాదాలు, పిడుగుద్దులకు తావివ్వడం పత్రిక భాషల్లో రాయలేని మాటలతో గ్రామస్తులు వాగ్వాదానికి దిగడం రాజకీయ వర్గాల్లోనే కాకుండా ప్రజల్లోనూ ఆసక్తి రేపుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన, మొన్నటి వరకు అధికారం వెలగబెట్టి అవినీతిని ముద్దాడి తమపై కేసులు పెట్టించిన వారిని పార్టీలోకి తీసుకోవడం చూస్తుంటే అసలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకపోయినా బాగుండేదని చాలామంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఆదివారం రంగనాథ స్వామి రథోత్సవ వేడుకలకు హాజరైన చిన్నారెడ్డి, మెగా రెడ్డిలు కనీసం ఒకరి ముఖాలు ఒకరు చూసుకోకుండా ప్రతిపక్ష నాయకుల వలె వ్యవహరించడాన్ని చూసి అక్కడున్న నేతలు విస్తు పోయారు.

# బ్రాహ్మణ మహిళా దినోత్సవ వేడుకలు



**ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్–బామిని రఘుపతి**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఆదివారం నాడు బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని స్థానిక గుండంబావి వద్ద నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నరసింహారావు కులకర్ణి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని సదాశివపేట మండల బ్రాహ్మణ అధ్యక్షులు నరసింహారావు కులకర్ణి అన్నారు. మహిళల సాంస్కృతిక కార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్యక్రమంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. బ్రాహ్మణ సంఘం మహిళలందరికీ సన్మాన కార్యక్రమం నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మనోహర్, కోశాధికారి నరేష్ దేశ్పాండే, రాజేశ్వరరావు పట్వారి, శ్రీకాంత్ జోషి, చక్రధర్ రావు, మహిళ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు జ్యోతి కులకర్ణి, సురేష్ కులకర్ణి, రంగారావు, రవికుమార్, సుబ్బలక్ష్మి, గోదావరి, విజయలక్ష్మి, ఉమాదేవి, శృతి, గిరిజ, లీలాదేవి, రూప, లక్ష్మి, శశిరేఖ, మారుతి, మీరా కుమారి, స్వప్న, విజయలక్ష్మి, సంధ్యారాణి, దీప కులకర్ణి, రాధిక, సంజీవరావు, సత్యనారాయణ రావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. జహీరాబాద్ మహిళ విభాగం కు చెందిన మహిళలు కూడా పాల్గొనడం జరిగింది.

## నందనవనం పార్కులో మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం

**నేటి ఫోకస్ న్యూస్, పీర్జాదిగూడ:**

పీర్జాది కూడా మున్సిపాలిటీ పరిధిలోని నందనవనం పార్కులో మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వ్యాయామం మానవుడి సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతుందని హైదరాబాద్ అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ కేటీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వందని అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఆయన వారిని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో మేయర్ జక్క వెంకటరెడ్డి కార్పొరేటర్లు పార్టీ నేతలు వాకర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నిరుపేద ముస్లింలకు నిత్యవసర సరుకులను పంపిణి చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:** ఏ ఎస్ రావు నగర్ లోని జామా మజిద్ ఏ మహుమ్మదీయ లో  లయన్ మహమ్మద్ రియాజ్ గారు ఏర్పాటు చేసిన నిరుపేద ముస్లింలకు బియ్యం తో పాటుగా నిత్యవసర సరుకుల పంపిణి చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులు నెల రోజులు కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ ఎంతో నిష్టగా రంజాన్ మాసాన్ని జరూపుపుకుంటారని ముస్లిం సోదర సోదరీ మనులందరికీ రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ కొత్త రామారావు, మైనార్టీ అధ్యక్షుడు బద్రుద్ధిన్ ,డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, ఎస్ ఏ రహీమ్, గిరి బాబు మహేష్ గౌడ్ మరియు కాలనీ వాసులు మైనారిటీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మమ్మల్ని చంపగలరు కానీ మా ఆశయాలని చంపలేరు



### దేశమంతా స్వతంత్ర జ్వాలను రగిలించిన పోరాట యోధులు భగత్ సింగ్,సుకుదేవ్

### ఘనంగా నివాళులు అర్పించిన యన్.యస్.యు.ఐ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ అరిఫ్

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 23 :** మమ్మల్ని చంపగలరు కానీ మా ఆశయాలని చంపలేరు అనే నినాదంతో దేశమంతా స్వతంత్ర జ్వాలను రగిలించిన పోరాట యోధులు భగత్ సింగ్, సుకుదేవ్, రాజగురుల వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పించిన యన్.యస్.యు.ఐ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ అరిఫ్. యమ్.యల్.సి మరియు యన్.యస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ అరిఫ్ మరియు నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి భాస్కర్ నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, దేశ ప్రజలకు దేశానికి తమ ప్రాణాలని అర్పించి స్వతంత్రం సాధించడానికి పునాది వేసిన గొప్ప మహనీయులు భగత్ సింగ్, రాజగురు, సుకుదేవ్ లకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. వారి మరణం ఎన్ని తరాలు మారిన మరువలేనిది అన్నారు. వారు చనిపోతారని తెలిసిన దేశం కోసం, దేశ ప్రజల కోసం ప్రాణాలని లెక్కచేయకుండా స్వతంత్ర పోరాటంలో నిప్పు రగిలించి స్వాతంత్రం తెచ్చుకోవడానికి మూలకారకులైన వారిని అన్ని తరాలు గుర్తుపెట్టుకొని వారి నిస్వార్ధ త్యాగాన్ని విద్యార్థులు, యువకులు ఆదర్శంగా తీసుకొలన్నారు. ప్రతి ఒక్కరు వారి చరిత్ర తెలుసుకొని రాబోయే తరాలకు తెలిసే విధంగా చూస్తూ దేశం కోసం ఎలా ఉండాలి, దేశం మీద ప్రేమ ఎలా ఉండాలనేది తెలిసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మండల అధ్యక్షుడు నవీన్, యన్.యస్.యు.ఐ నాయకులు షరీఫ్, శంకర్, అశోక్, దీరాజ్, ముకేశ్, సతీష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ కంటోన్మెంట్ అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మారుతి గౌడ్ నియామకం

### తన ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు

### ప్రజాపాలనలో సామాన్య ప్రజలకు సంక్షేమ పథకాలు అదేవిధంగా కృషి చేస్తాం

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** కంటోన్మెంట్ అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బోయిన్ పల్లి బాపూజీ నగర్ కు చెందిన మారుతి గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మారుతి గౌడ్ మాట్లాడుతూ... గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం అలుపెరగని పోరాటం చేశానని, గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, పార్టీ పిలుపుమేరకు అనేక కార్యక్రమాలు చేశామని ఆయన తెలిపారు. నేడు యూత్ కాంగ్రెస్ కంటోన్మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నా ఎన్నికలకు సహకరించిన ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, యూత్ కాంగ్రెస్ స్టేట్ అధ్యక్షుడు శివసేన రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అరవింద్ లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మరి అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో సామాన్య ప్రజలకు అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తుందని, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అదే విధంగా చూస్తామని ఆయన తెలిపారు. క ం టో న్మ ం ట్ నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తారని ఆయన చెప్పారు



# హెూలీ పండుగను సాంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలి

### యువత మద్యం సేవించి వాహనాలు నడపొద్దు.

### హెూలీ అనంతరం చెరువులు లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు చేసేప్పుడు జాగ్రత్తలు పాటించాలి

### జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** హెూలీ పండుగను రంగురంగులతో సాంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి అన్నారు. నేడు హెూలీ పండుగ సందర్భంగా యువత మద్యం సేవించి రోడ్లపైకి వాహనాలతో వచ్చి రంగులు చల్లుతూ అది వేగంగా వాహనాలు నడుపుతూ చెవులు చిల్లులు పడే విధంగా హారన్ కొడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా మత విద్వేషాలకు తావు లేకుండా పండగ జరుపుకోవాలని సూచించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రంగులు చల్లుకొని చెరువులు లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు చేసేవారు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ చేస్తే చర్యలు తప్పవని అలాగే ర్యాష్ డ్రైవింగ్ చేసినా సీసీ కెమెరాలు ద్వారా వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వెంకటేశ్వర స్వామి కళ్యాణం

### ప్రత్యేక పూజలు చేసిన జంపన ప్రతాప్, నందకిషోర్.



**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** బోయిన్ పల్లి న్యూ సిటీ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం వెంకటేశ్వర కళ్యాణం భక్తుల కోలాహలం మధ్య అంగ రంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలయ చైర్మన్ జంపన ప్రతాప్, వి.ఆర్ .ఆసుపత్రి ఎం.డి.నంద కిషోర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు నారాయణ, ఆత్మానంద్ రెడ్డి, లక్ష్మణ్, జగన్నాథం, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రంగుల రంగేళి హెూలీ

### వసంత కాలంలో వచ్చే పండుగ హెూలీ

### ఇస్లావత్  శ్రీనివాస్ నాయక్ సేవాలాల్ ఉత్సవ కమిటీ మెంబర్

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:** ఫాల్గుణ మాసంలో వచ్చే కామిని పున్నమినే హెూలీ పండుగ జరుపుకుంటారని భారతదేశంలోనే కాకుండా ఇతర దేశాలలో కూడా హెూలీ పండుగ సంబరాలు జరుపుకుంటారని కుల మత లింగ బేధాలు లేకుండా ప్రేమ ఆప్యాయతలతో రంగులు చల్లుకుంటూ చిన్న పెద్ద తేడా లేకుండా కేరింతల మధ్యలో హెూలీ సంబరాలు చేసుకోవాలని నాచారం డివిజన్ ప్రజలందరికీ హెూలీ పండుగ శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో  తదితరులు పాల్గొన్నారు



## సామినేని ఉదయభాను ను మర్యాద పూర్వకంగా కలిసిన గణపారపు మురళి ముదిరాజ్



(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 24: జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ను వైఎస్ఆర్సిపి యువజన విభాగం మధిర నియోజక వర్గ నాయకులు గణపారపు మురళి ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి మరో సారి టికెట్ వచ్చినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రభుత్వం అందించిన పాలనే పార్టీ అభ్యర్థులను గెలిపిస్తుందనీ అన్నారు. జగన్ నాయకత్వం లో మరల ప్రభుత్వం ఏర్పడటం ఖాయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గరిగంటి గోపి షేక్ నబిషా జి వెంకటేష్. షేక్ షరీఫ్.సాయి ఎస్ నాగ తదితరులు పాల్గొన్నారు.

## మధిర నియోజకవర్గం ప్రజలకు హెూలి శుభాకాంక్షలు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్



(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర మార్చి 24: మధిర నియోజకవర్గ ప్రజలకు మన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ హెూలి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే హెూలి పండుగను నియోజకవర్గ ప్రజలు సోమవారం కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ప్రేమ, ఆప్యాయత, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచిన ఈ రంగుల పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. హెూలి పండుగ అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి సంతోషంగా సాగాలన్న సందేశాన్ని ఇస్తుందన్నారు. ఈ రంగుల వసంతోత్సవం ప్రజల్లో కొత్త ఉత్తేజాన్ని నింపాలని,సంతోషం,ఔన్నత్యం, ఉల్లాసం, ఆనందాల పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఉత్సాహాన్ని, కొత్త శక్తిని శాంతి సౌఖ్యాలు నింపాలన్నారు. పిల్లా పెద్దా తేడా లేకుండా సింగిడి రంగుల నడుమ ఖేలీ కేరింతలతో సాగే హెూలీ, మానవ జీవితమే ఒక వేడుక అనే భావనను, ప్రకృతితో మమేకమై జీవించాలనే తత్వాన్ని మనకు అందిస్తుందన్నారు. బేధభావాలను వీడి పరస్పర ప్రేమాభిమానాలను చాటుకుంటూ ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్దమైన రంగులతో హెూలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల హామీల అమలుతో సకల జనుల జీవితాల్లో నిత్య వసంతాన్ని నింపిందన్నారు. ప్రజలందరి జీవితాల్లో నూతనోత్తేజం వెల్లివిరిసేదాకా తమ కృషి కొనసాగుతూనే వుంటుందని తెలిపారు.

## కోట రాంబాబు కి నామినేటెడ్ పోస్టుల్లోతగిన ప్రాధాన్యత కల్పించాలి – మేకల రమేష్



(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,ఎర్రుపాలెం మార్చి 24: కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు కి నామినేటెడ్ పోస్టు త్వరలో జరగబోయే జెడ్పిటిసి ఎన్నికలలో జిల్లా పరిషత్ చైర్మన్ గా, తగిన ప్రాధాన్యత కల్పించాలని ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు మేకల రమేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడిన మల్లు భట్టి విక్రమార్క గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి కృషిచేసి బట్టి గెలుపులో ప్రధాన పాత్ర పోషించిన జిల్లా నాయకులు డా.కోట రాంబాబుకి నామినేటెడ్ పోస్ట్ ఇవ్వాలని,పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రియ శిష్యుడుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ ప్రజల మన్ననలు పొందుతున్న నాయకుడు మన కోట రాంబాబు పార్టీకి చేస్తున్నటువంటి సేవలను గుర్తించి తగిన ప్రాధాన్యత కల్పించాల్సిందిగా కోరుకుంటున్నాము.

# శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్ర ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట మహెూత్సవం











మాడుగులపల్లి (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 24 : మాడుగుల పల్లి మండలం బొమ్మకల్ గ్రామ పరిధిలో గల గణపతివారిగూడెం ఆవాసమునందు నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్ర ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట మహెూత్సవానికి మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు శ్రీ నల్లమోతు భాస్కర్ రావు హాజరై దైవ దర్శనం చేసుకొని అనంతరం జరిగిన విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, జెడ్పి కో-ఆప్షన్ మెంబర్ మోషన్ అలీ, తాజా మాజీ గ్రామ సర్పంచ్ మారుతి వెంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు ఉన్నారు.

## న్యూ గాంధీనగర్ కాలనీలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ గణేష్



ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్: కంటోన్మెంట్ నియోజకవర్గం 7వ వార్డ్ న్యూ గాంధీనగర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ గణేష్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహ జ్యోతి 200 యూనిట్స్ ఉచిత విద్యుత్, 500రుపాయలకే గ్యాస్, ఆరోగ్య భీమా ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు పొడిగింపు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పథకాలు ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లోనే అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంనిదాని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రజలు బ్రహ్మరథలు పడుతున్నారని, రానున్న సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, మరియు కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎలక్షన్ లో ఎమ్మెల్యే అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రతి సమస్య పైన తనకు అవగాహన ఉందని, కంటోన్మెంట్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఈ గణేష్ తెలిపారు. అనంతరం స్థానిక కాలనీ వాసులు శ్రీ గణేష్ ను ఘనంగా సన్మానించారు.

## భవాని షోటోకన్ కరాటే అసోసియేషన్ వారు ఎర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ భవాని షోటోకన్ కరాటే అసోసియేషన్ వారు ఎర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు కరాటే పోటీలో విజేతలకు ఎమ్మెల్యే కరాటే బెల్టులను బహుమతులు అందించాడు ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు చదువులతో పాటు కరాటే కోర్సులు నేర్చుకోవటం ఆత్మ రక్షణకు మంచిదన్నారుముఖ్యముగా అడపిల్లలు కరాటే నేర్చుకొవటం ద్వార శారీరకంగా,మానసికముగా దృఢముగా ఉంటారన్నారుఈ కార్యక్రమం లో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్ , కత్తుల రాజు కుమార్ ,పృద్వికుమార్ ,బాలరాజు ,సాయి అలాగే విద్యార్థుల తల్లీతండ్రులు తదితరులు పాల్గొన్నారు .....



# ఘనంగా రంగనాయక స్వామి రథోత్సవ వేడుకలు

## హాజరైన చిన్నారెడ్డి ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాయక స్వామి రథోత్సవ వేడుకలకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త వనపర్తి సంస్థానాధీశులు రాజాకృష్ణదేవరావు నేతృత్వంలో వారు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం శుభపరిణామమన్నారు. చుట్టుపక్కల గ్రామాలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత రథోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వనపర్తి మాజీ మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, కౌన్సిలర్ బ్రహ్మం చారి,యాపర్ల రామ్ రెడ్డి, చంద్రపాల్ రెడ్డి, విష్ణువర్ధన్ గౌడ్, నాగవరం మధు గౌడ్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# గెలుపోటములు సహజం

## – పెద్దమందడి ఎస్ఐ శివకుమార్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

గెలుపోటములు సహజమని పెద్దమందడి ఎస్సై శివకుమార్ అన్నారు. మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామంలో గత ఐదు రోజుల నుండి చత్రపతి శివాజీ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్ దాతల సహకారంతో నిర్వహించారు. ఆదివారం ముగింపు సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన జట్లకు ఆయన బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి తాడిపర్తి, ద్వితీయ బహుమతి దొడగుంటపల్లి జట్లకు కప్పు అందజేశారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ యూత్ నిర్వహికులు విట్ట రాఘవేంద్ర మాట్లాడుతూ దాతలు సహకరించిన చత్రపతి శివాజీ యూత్ తరఫున కొరపాటి కృష్ణయ్య, కొన్నూరు శ్రీనివాస్ రెడ్డి,కొత్త కాపు వెంకటేశ్వర్ రెడ్డి, రాజశేఖర శెట్టికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా క్రికెట్ టోర్నమెంటుకు సహకరించిన చత్రపతి శివాజీ యూత్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఖమ్మం నగరంలో దారుణం

## కన్నతల్లిని కొట్టిచంపిన కుమారుడు..

ఖమ్మం జిల్లా కేంద్రంలోని రామన్నపేటలో దారుణం జరిగింది. చెడు వ్యసనాలకు బానిసైన కొడుకు డబ్బుల కోసం కన్న తల్లినే కిరాతకంగా హత్య చేశారు. శనివారం నాడు జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. రామన్నపేటకు చెందిన శ్రవణ్ కొంతకాలంగా చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. తల్లిదండ్రులు ఎంతగా చెప్పిన తన తీరు మార్చుకోలేదు. ఈ క్రమంలో శనివారం నాడు తల్లి రామలక్ష్మి(55)ను డబ్బుల కోసం వేధించాడు. ఈ క్రమంలోనే ఆమెను కొట్టి చంపాడు. అనంతరం అక్కడి నుంచి పారిపోయాడు. కాగా, ఇంటికి వచ్చి చూసిన తండ్రికి రామలక్ష్మి అనుమానాస్పదంగా మృతిచెంది ఉండటం కనిపించడంతో విషాదంలో మునిగిపోయాడు. దీనిపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. తన కుమారుడే ఈ హత్య చేసి ఉంటాడని అనుమానం వ్యక్తం చేశాడు. ఈ క్రమంలో కేసు నమోదుచేసుకున్న పోలీసులు దర్యాప్తు చేసి శ్రవణే తన తల్లిని కొట్టి చంపాడని నిర్ధారించారు.

# న్యూసెన్స్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

## – సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మధుబాబు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 24:**

ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగను జరుపుకోవాలని బోనకల్లు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మధుబాబు అన్నారు.పోలీస్ ఖమ్మం కమిషనరేట్ ఉత్తర్వుల ప్రకారంగా రహదారులు,బహిరంగ ప్రదేశాలలో గుర్తుతెలియని వ్యక్తులపై,వాహనాలపై రంగులు చల్లకూడదని ఓ ప్రకటనలో తెలియజేశారు.గ్రామాలలో ప్రధాన కూడళ్లలో మైకులు, డీజేలు, సౌండ్ బాక్సులు పెట్టి ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించరాదని, డీజేలకు మైకులకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. బైకులపై ర్యాలీలు మరియు గుంపులు గుంపులుగా ఉండటం చేయరాదు ఎటువంటి న్యూసెన్స్ చేస్తే సహించేది లేదని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని బోనకల్లు ఎస్సై హెచ్చరించారు.




# రామయ్యకు స్వర్ణ పుష్పార్చన

## నేడు నిత్యకల్యాణం, ముత్తంగి అలంకరణ నిలిపివేత

**నేటి ఫోకస్ న్యూస్, భద్రాచలం, మార్చి 24:**

భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో ఆదివారం సందర్భంగా అంతరాలయంలోని మూలవరులకు 108స్వర్ణ పుష్పాలతో అర్చన జరిపారు. ఉదయం అంతరాలయంలోని ధృవ మూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొని వచ్చి సంప్రదాయబద్ధంగా కల్యాణం జరిపించారు.

**నేడు నిత్యకల్యాణం, ముత్తంగి అలంకరణ**

నిలిపివేత హోలీ పౌర్ణమిని పురస్కరించుకొని స్వామివారికి డోలోత్సవం, వసంతోత్సవం నిర్వహించడంతోపాటూ స్వామివారి పెండ్లి పనుల కోసం పసుపు కొమ్ములు దంచుట, తలంబ్రాలు కలుపుట తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున రామయ్యకు నిత్యం జరిపే కల్యాణాన్ని సోమవారం నిలిపివేస్తున్నట్లు దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి తెలిపారు. అలాగే స్వామివారికి ప్రతి సోమవారం జరిపే ముత్తంగి అలంకరణను నిలిపివేస్తున్నామని, భక్తులు ఈ విషయాన్ని గమనించుకోవాలని ఆమె కోరారు.

